# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 172 | పేజీలు: 4 | వెల: రూ.4/- | బుధవారం 18 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


# నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్

### పురపాలక శాఖపై సీఎం కీలక సమీక్ష
### రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు
### క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి
### ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం
### కొత్త మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ
### మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే ఉదయం)**

రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కమిషనర్లు, సిబ్బందిపై సీఎం సీరియస్ అయ్యారు. త్వరలోనే ప్రతి జోన్‌లో వ్యక్తిగతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, అలాంటి వారిని సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు మూడు కార్పొరేషన్లలో శానిటేషన్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ..మిగతా 2లో

# జీవ విజ్ఞాన రాజధానిగా హైదరాబాద్!



### మనమంతా కలిసి పనిచేస్తే ఆ స్థాయికి ఎదుగుతుంది
### తెలంగాణ ఎదుగుదలలో మీరు భాగస్వాములు కావాలి
### కంపెనీలు, పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్ పిలుపు
### ఒకప్పుడు హైదరాబాద్ అంటే చార్మినార్, బిర్యానీ, ఫార్మా, సాఫ్ట్‌వేర్
### ఇప్పుడు ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా గుర్తింపు
### జీసీసీలకు, పరిశోధన, డిజైన్‌లో విశిష్టతకు ప్రపంచ కేంద్రం
### పెట్టుబడులు పెట్టి జీసీసీలు, ఆవిష్కరణ కేంద్రాలు స్థాపించాలన్న సీఎం
### భవిష్యత్ మార్పులతో కూడిన ప్రపంచానికి రాష్ట్రం సిద్ధమని వెల్లడి
### 'బయో ఆసియా-2026' సదస్సు ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే ఉదయం)**

'ప్రభుత్వం, కంపెనీలు, నిపుణులు, ప్రజలు..అందరం కలిసి పనిచేస్తే ప్రస్తుతం ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న హైదరాబాద్ ప్రపంచ జీవ విజ్ఞాన రాజధానిగా ఎదుగుతుంది. తెలంగాణ అంటే వ్యాపారం. తెలంగాణ ఎదుగుతోంది. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములు కావాలి..' అంటూ కంపెనీలు, పారిశ్రామికవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. '23 ఏళ్ల క్రితం బయో ఆసియా సదస్సు ప్రారంభమైనప్పుడు, హైదరాబాద్ అంటే చార్మినార్, బిర్యానీ, ఔషధ తయారీ, సాఫ్ట్‌వేర్ నగరం అన్న గుర్తింపు ఉండేది. అదే హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా నిలిచింది.

దూరదృష్టి గల నాయకత్వం, స్పష్టమైన విధానాలు, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు అనే బలాల ఆధారంగా హైదరాబాద్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ)కు, పరిశోధన, డిజైన్‌లో విశిష్టతకు ప్రపంచ కేంద్రంగా ఎదిగింది. బల్క్ డ్రగ్స్ నుంచి బయాలజిక్స్ వరకు, తయారీ నుంచి ఆవిష్కరణ వరకు.. భారత్ నుంచి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోంది. ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నాం. భవిష్యత్ మార్పులతో కూడిన ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది..' అని సీఎం చెప్పారు. మంగళవారం హైటెక్స్‌లో 'బయో ఆసియాఉ2026' సదస్సు ప్రారంకత్సవంలో ఆయన మాట్లాడారు.

**దృఢమైన దృష్టి, ముందుచూపు ఫలితం**

'హైదరాబాద్ ఇప్పటికే జీసీసీలకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారింది. దీన్ని మనమంతా కలిసి సమగ్ర జీవ విజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదాం. ఇక్కడ పెట్టుబడులు పెట్టండి. మీ జీసీసీలను స్థాపించండి. ఆవిష్కరణ కేంద్రాలు నిర్మించండి. మాలిక్యూల్స్, ఔషధాలను తయారు చేయండి. క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి. ఏఐ ప్లాట్‌ఫామ్స్ అభివృద్ధి చేయండి. డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండి. మా ..మిగతా 2లో



# మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్

### తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు
### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే ఉదయం)**

తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 -26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకారులకు ఇష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ఉ పముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువకులు, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు ..మిగతా 2లో

# మార్చి చివరి నాటికి ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

### క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు
### అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి చర్యలు
### యుద్ధప్రాతిపదికన లబ్ధిదారుల ఎంపిక
### ఆర్.ఆర్. ఆర్. - ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ
### క్యూర్ పరిధిలో హౌసింగ్ పాలసీపై అధికారులతో
### మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ సమీక్ష



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ..మిగతా 2లో

### ఉమ్మడి వరంగల్ జిల్లాలో
# కాంగ్రెస్ క్లీన్‌స్వీప్

### పది మున్సిపాలిటీల్లో హస్తం హవా.. అన్నింటా కాంగ్రెస్ చైర్మన్ల ఎన్నిక

**వరంగల్, ఫిబ్రవరి 17 (నమస్తే ఉదయం)**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొత్తం 12 మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. ఆ జాబితాలోని 10 మున్సిపాలిటీలలో ఆ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వచ్చింది. ఇక హంగ్ ఏర్పడిన తొర్రూర్, జనగామ మున్సిపాలిటీలు లక్కీ డ్రా ద్వారా చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ ..మిగతా 2లో



# కేసీఆర్‌కు రేవంత్ పుట్టిన రోజు శుభాకాంక్షలు



### సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలన్న రేవంత్ రెడ్డి
### 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ జగన్
### సుదీర్ఘకాలంగా ప్రజాజీవితంలో ఉన్నారంటూ పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు

2లో..



# ఐబొమ్మ రవికి బెయిల్

### ఇంటర్నెట్ వాడడానికి నిషేధం
### కోర్టుకు పాస్ పోర్టు సరెండర్
### విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే ఉదయం)**

టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉ ఒడటం గమనార్హం. గత కొంతకాలంగా సాగుతున్న విచారణ అనంతరం, ఆయనకు ఉపశమనం కలిగిస్తూ బెయిల్ మంజూరు చేస్తూ, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కోర్టు పలు ఆంక్షలు విధించింది.ప్రధానంగా ..మిగతా 2లో

# జీవ విజ్ఞాన రాజధానిగా హైదరాబాద్!







**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్య యువత మీ విజయంలో భాగస్వాములు అవుతారు. గత రెండేళ్లలోనే జీవ విజ్ఞాన రంగంలో రూ.73 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. ఇటీవల దావోస్‌లో కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం. జీనోమ్ వ్యాలీని విస్తరించాం. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్‌ఉబయో'ను ప్రారంభించాం. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేశాం. అనేక జీసీసీలను ఆహ్వానించాం. ఇది సాధారణ అభివృద్ధి కాదు. దృఢమైన దృష్టి, ముందుచూపు ఫలితం ఇది..' అని సీఎం పేర్కొన్నారు.

**బయో వరల్డ్ దిశగా..**

'బయో ఆసియా తన పేరును దాటి, బయో వరల్డ్‌గా మారుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4 వేల మందికి పైగా ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ సదస్సు.. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం ఉంది. ఇటీవల తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ప్రకటించాం.

2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యం. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే.. పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరం. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అది అందిస్తుంది. హైదరాబాద్ మీ సమాధానం..' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్‌గా హైదరాబాద్: శ్రీధర్‌బాబు**

ఫార్మా రాజధానిగా పేరొందిన హైదరాబాద్‌ను 'ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. ఈ దశాబ్దం చివరి నాటికి ప్రపంచంలోని టాప్ 3 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో రాష్ట్రాన్ని ఒకటిగా నిలిపేందుకే 'తెలంగాణ నెక్స్ట్ ఉ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ(2026ఉ 2030)' రూపొందించామని తెలిపారు. తెలంగాణ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ఎంఆర్ఎన్ఏ, జీన్ ఎడిటింగ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ వంటి అత్యాధునిక రంగాల్లో 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా ఇక్కడి యువతను తయారు చేస్తున్నామని చెప్పారు.

# కేసీఆర్‌కు రేవంత్ పుట్టిన రోజు శుభాకాంక్షలు

**సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలన్న రేవంత్ రెడ్డి**

**'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ జగన్**

**సుదీర్ఘకాలంగా ప్రజాజీవితంలో ఉన్నారంటూ పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే ఉదయం)**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు కేసీఆర్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిలు కూడా కేసీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. "తెలంగాణ మాజీ సీఎం కే చంద్రశేఖర రావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు. నిండా నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటున్నాను" అని జగన్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.

కేసీఆర్ సుదీర్ఘకాలంగా ప్రజా జీవితంలో ఉన్నారని, రాష్ట్రానికి మరింత సేవ చేసే శక్తిని ఆయనకు దేవుడు ప్రసాదించాలని కోరుకుంటున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



# ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్

**మొదటి పేజీ తరువాయి...**



క్లైవసం చేసుకుంది. తొర్రూరు, జనగామలో సోమవారం పరస్పర విమర్శలు, ఆరోపణల మధ్య ఉద్రిక్తత నెలకొంది. అయితే అనూహ్యంగా ఇక్కడ ఎన్నికను వాయిదా వేశారు. దీంతో మంగళవారం తిరిగి ఎన్నికల నిర్వహించారు. జనగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా బాలామణి (కాంగ్రెస్), వైస్ చైర్మన్: పర్వతాలు (బీఆర్ఎస్) ఎన్నికయ్యారు. తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్: తూనం శ్రవణ్ (కాంగ్రెస్)వైస్ చైర్ పర్సన్: రజిని ఎన్నికయ్యారు. డోర్నకల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్: కుండేటి రాజకుమారి వైస్ చైర్మన్: లావణ్య ఎన్నికయ్యారు. భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్: బుర్ర కొమురయ్యవైస్ చైర్మన్: శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఇదిలావుంటే తొర్రూరు మున్సిపాలిటీ పీఠం బీఆర్ఎస్‌కు దక్కకుండా ఉండాలని కాంగ్రెస్ నీచ రాజకీయాలకు పాల్పడిందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో చైర్మన్ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించు కునేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నిందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు వెళ్లకుండా ఇంచార్జిలు మధుసూదనాచారి, సత్యవతి రాథోడ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. తొర్రూరు వెళ్లకుండా మహబూబాబాద్‌బులోనే సత్యవతి రాథోడ్‌ను హౌస్ అరెస్టు చేశారు. ఇక మధుసూదనచారిని హన్మకొండ శాంతినికేతన్ అపార్ట్‌మెంట్‌లో సుబేదారి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా సోమవారం నాడు ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. నిన్న ఉద యం 10 గంటలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొమ్మిది మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి తొర్రూరుకు చేరుకున్నారు. అయితే, అన్నారం రోడ్డు వద్ద ఆయనను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, బీఆర్ఎస్ కార్యకర్తలు అభ్యంతరం తెలుపడంతో కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. మరోవైపు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఆమె అత్త ఝాన్సీరెడ్డి మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగారు. మాజీ మంత్రి దయాకర్‌రావును అడ్డుకోవడమేంటని ఆగ్రహం వ్యక్తంచేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకునే క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. ఒకే ఓటును రెండుచోట్ల వినియోగించొద్దని అంటూ ఖమ్మం -వరంగల్ జాతీయ రహదారిపై కారుకు అడ్డంగా బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్ లాఠీచార్జ్ చేసి కార్యకర్తలను చెదరగొట్టి, ఎంపీని అనుమతించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో దయాకర్‌రావు పీఏ భాసర్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దురుసుగా ప్రవర్తించి దాడికి పాల్పడ్డారు. పోలీసులు వెంటనే జోక్యం చేసుకొని ఆయనను రక్షించారు. విషయం తెలుసుకున్న దయాకర్‌రావు మున్సిపల్ కార్యాలయం సమీపంలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. తన 45 ఏండ్ల రాజకీయ జీవితంలో ఇంత నీచమైన రాజకీయాలు ఎప్పుడూ చూడలేదని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నా పోలీసులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు.

# కేబినేట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు

**19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం**

**కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

# మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్

**మొదటి పేజీ తరువాయి...**

నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు.క్రీడాకారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంటర్ ద్వారా 24 గంటల సమాచారాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. 44 క్రీడాంశాలు 12 జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఈ క్రీడలనుంచి మంచి ఛాంపియన్లు వృద్ధిలోకి రావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# మార్చి చివరి నాటికి ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక

**మొదటి పేజీ తరువాయి...**

ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమీషనర్లు పాల్గొన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చాలాచోట్ల బోగస్ లబ్దిదారులు కూడా ఉన్నారని అధికారులు మంత్రులకు వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ,నిరుపేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా, వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా స్థానిక పరిస్థితులను బట్టి ఐదు నుంచి 10 అంతస్థుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే ఆలోచన చ్ఛున్నామని ,వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముగ్గురు మున్సిపల్ కార్పొరేషన్ల కమీషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో వారి వారి ప్రాంతాలలో స్థలాలను గుర్తించి ఎన్ని ఇండ్లు నిర్మించవచ్చు, ఎంతమంది లబ్దిదారులు ఉన్నారు వంటి వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 వరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి అభివృద్ధి చేయాలన్న ఆలోచన చేస్తున్నామని జేఎన్ఎన్‌యూ ఆర్ ఎం పథకంలో నిర్మించిన ఇండ్లు శిధిలావస్థకు చేరాయని వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ఆలోచన చేస్తున్నామన్నారు. మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఇండ్ల స్థలాలు ఉన్న 28వేల మంది లబ్దిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మార్చి చివరినాటికి లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు లబ్దిదారులను గుర్తించి ఆ లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకోవడానికి అంతకుముందు ఖర్చుచేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని మిగిలిన నిధులను హౌసింగ్ కార్పొరేషన్ నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. చాలా చోట్ల ఇండ్లు తీసుకొని అక్కడ నివాసం లేని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని , అలాగే బోగస్ లబ్దిదారులను కూడా గుర్తించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీపంలో ఉన్నఅర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు.2 బిహెచ్‌కే నివాస ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ మీటర్లను లబ్దిదారుల పేర్లకు బదిలీ చేయాలని అలాగే 2బిహెచ్‌కే కాలనీల్లో తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలు, ఎస్టీపీలు, మరియు యూజీడీల వ్యవస్థ హైదరాబాద్ వాటర్ బోర్డు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.

**ఆర్,ఆర్, ఆర్, - ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ**

ఆర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ పరిధిలో మధ్యతరగతి ప్రజల కోసం గతంలో కెపిహెచ్‌బిలో నిర్మించిన మాదిరిగానే ఇండ్లను నిర్మిస్తామని ఇందుకు నాలుగు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్

**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలన్నారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జిల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడ్వర్టైజింగ్ బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వర్టైజింగ్ బోర్డులు కేటాయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని అధికారులకు సూచించారు. అనధికార అడ్వర్టైజింగ్ బోర్డులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి దీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ ఉండాలన్నారు. జంక్షన్‌ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జీహెచ్ఎంసీ విభజన విషయంలో తలెత్తిన పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

# ఐబొమ్మ రవికి బెయిల్

**మొదటి పేజీ తరువాయి...**

రవి ఇంటర్నెట్ వినియోగంపై కోర్టు పూర్తిస్థాయిలో ఆంక్షలు విధించింది. ఆయన ఎలాంటి ఇంటర్నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సి వస్తే కేవలం పోలీసుల ముందస్తు అనుమతితో మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. దీనితో పాటు నిందితుడు దేశం విడిచి వెళ్లకుండా కట్టడి చేస్తూ, ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లకూడదని ఆదేశించింది. భద్రతా చర్యల్లో భాగంగా రవి తన పాస్‌పోర్ట్‌ను వెంటనే కోర్టులో డిపాజిట్ చేయాలని న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే వాటిని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ చిత్ర పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టాన్ని చేకూర్చారనే ఆరోపణలపై రవి అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉన్నందున, ఆయన మళ్లీ వెబ్‌సైట్ నిర్వహణ లేదా పైరసీ పనులు చేపట్టకుండా ఉండేందుకే కోర్టు ఇంటర్నెట్‌పై ఇటువంటి అరుదైన , కఠినమైన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

# మాజీ సీఎం కేసీఆర్ కారణజన్ముడు

## మైలార్దేవ్పల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17(నమస్తే ఉదయం)**

తెలంగాణ ఉద్యమ నేత, మాజీ సీఎం కేసీఆర్ కారణజన్ముడని మైలార్దేవ్పల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ అన్నారు. మంగళవారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా బాబు రెడ్డి నగర్ లో కేకు కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ...

**"మీ జననం తెలంగాణ జన్మ కారణం**

కారణజన్ముడా కలకాలం వర్ధిల్లాలి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి మైలార్దేవపల్లి డివిజన్ కాటేదాన్ లో తెలంగాణ జాతిపిత,.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి .కెసిఆర్ జన్మదిన వేడుకలు డివిజన్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి కేక కట్ చేసి వందలాది నిరుపేదలకు రోజువారి కూలీలకు కార్మికులకు పాదాచారులకు కడుపునిండా అన్నము పెట్టి పండ్లు పంచి తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది ఉమ్మడి మైలార్దెవపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్

ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ అది ఒక వ్యక్తి కథ కాదొ

అది కోట్ల తెలంగాణ గుండెల ధ్వని. ఎండలో నడిచిన అడుగులు...కళ్లలో దాచుకున్న కలలు

గొంతు చిట్లినా ఆగని గర్జన..ప్రతి సభలో ఆయన మాట ఒక్కటే..

"ఈ నేలకి న్యాయం జరగాలి!" అనే దృఢ సంకల్పం కేసీఆర్ ది అని వెంకటేష్ కొనియాడారు. రోజువారి కూలీలు కార్మికులు వాదాచార్యులు అక్కడే వేసిన స్టేజి వద్ద సౌండ్ బాక్స్ లలో పాటను వింటూ యధిలో యాదికొస్తున్నావు సారు మళ్లెప్పుడు వస్తావు కేసీఆరు అనే పాట వింటూ కాంగ్రెస్ గవర్నమెంట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూషిస్తూ కన్నీరు మున్నీరయ్యారు. వారిని చూసి అక్కడికి వచ్చిన వారంతా కంటతడి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రమేష్ ముదిరాజ్ లక్ష్మి రాజ్ రాము యాదవ్ రాఘవేందర్ యాదవ్ రాజేష్ యాదవ్ గుమ్మడి కుమార్ ఈర్లపల్లి ప్రవీణ్ జి రాజు భాస్కర్ నేత అరుణ రెడ్డి, బాల్ రాజ్ యాదవ్ ,ఉప్పల్ శీను సునీల్ మల్లేష్ నేత వెంకటరమణ ,ఈశ్వర్, నరేష్ యోగి ప్రవీణ్ సన్నీ పోతురాజు రమేష్ బొంబాయి రవి చిరంజీవి సురేష్ ముదిరాజ్ కృష్ణ ముదిరాజ్ నరేష్ యాదవ్ మహేష్ నేత టిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## రైతు నేస్తం కార్యక్రమం

# సద్వినియోగం చేసుకోవాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి17(నమస్తే ఉదయం)**

రైతులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలందించడం కోసం రైతు నేస్తం కార్యక్రమం ఎంతగానో మేలు చేస్తుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.వీరప్ప అన్నారు. మంగళవారం కేటిదొడ్డి మండల కేంద్రంలోని రైతు వేదికను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో పలు రికార్డులను ఆయన పరిశీలించారు. మండలంలో ఎరువుల దుకాణాల్లో సరిపడ యూరియా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో డీఏఓ వీరప్ప పాల్గొని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు, సలహాల మేరకు పంటలను పండించి అధిక దిగుబడులను సాధించే విధంగా రైతులు కృషి చేయాలన్నారు. ఆయన వెంటా ఏడీఏ లు సంగీత లక్ష్మీ, సక్రియా నాయక్, ఎంఏఓ రాజవర్ధన్ రెడ్డి, ఏఈఓలు ఉన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు.. ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17 (నమస్తే ఉదయం)**

బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను రాజేంద్రనగర్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలలోని ఉప్పర్ పల్లి, హైదర్ గూడ, అత్తాపూర్, కాటేదాన్, డైరీ ఫార్మ్, గగన్ పహాడ్, ఆరాంఘర్ ప్రాంతాలలో బీఆర్ఎస్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మా రెడ్డి, ఎస్ వెంకటేష్, చిట్టి గారి నరేందర్ రావు, మహమ్మద్ జహీరుద్దీన్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ జన్మదిన సందర్భంగా కాటేదాన్, ఉప్పర్ పల్లి, హైదర్ గూడ చౌరస్తాలలో కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. బుద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ రోగులకు పండ్లను ప చేశారు. హైదర్ గూడ లో పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...కెసిఆర్ కృషితోనే తెలంగాణ రాష్ట్ర సాధన జరిగిందని, ఆయన 10 ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోలన్ సుభాష్ రెడ్డి, నోముల రాము యాదవ్, బండా రాజేష్ యాదవ్, ఎర్రోళ్ల యాదయ్య, జీవన్ దాస్, సదాల వెంకట్ రెడ్డి, శీలం తిరుపతిరెడ్డి, రజనీకాంత్ గౌడ్,, సూర్యం, బద్దం శ్రీకాంత్ రెడ్డి, దుర్గేష్, కోరని రవీందర్, గుమ్మడి కుమార్, కొంపల్లి జగదీష్ లక్ష్మీరాజ్ తదితరులు పాల్గొన్నారు.






# మల్కాజ్గిరిలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 17(నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పుట్టినరోజు సందర్భంగా మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహానేత కేసీఆర్ బంగారు తెలంగాణ నిర్మాణానికి అహర్నిశలు కృషి చేసి అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించారని కొనియాడారు. తెలంగాణ జాతిపితగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్స్, పండ్ల పంపిణీ, ఉచిత కంటిఉదంత వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, లేబర్ కార్డు నమోదు, వివిధ సంక్షేమ పథకాల నమోదు కార్యక్రమాలు నిర్వహించారు.చేపట్టిన కార్యక్రమాలు అల్వాల్ మీసేవ సెంటర్, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు.వినాయక్ నగర్ నాగలక్ష్మి ఫంక్షన్ హాల్ వద్ద కంటిఉదంత వైద్య శిబిరం నిర్వహించి కేక్ కట్ చేశారు.

నేరేడ్మెట్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేశారు.

సైనిక్ పురి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు.

ఓల్డ్ పి.ఎస్. నేరేడ్మెట్ వద్ద అన్నదానం చేసి కేక్ కట్ చేశారు.

వినాయక్ నగర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేశారు.మల్కాజ్గిరి చౌరస్తా వద్ద కేక్ కట్ చేశారు.గౌతమ్ నగర్ డివిజన్ ఐ.ఎన్. నగర్ రావిచెట్టు వద్ద కేక్ కటింగ్‌తో పాటు లేబర్ కార్డు మరియు సంక్షేమ పథకాల నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ అనంత సరస్వతి నగర్ కమాన్ వద్ద కేక్ కటింగ్ చేసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

మౌలాలి డివిజన్ మౌలాలి కమాన్ వద్ద కేక్ కట్ చేశారు.తుర్కపల్లి ఆర్‌యూబి వద్ద కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు, మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జెఎసి వెంకన్న, జి.కె. హనుమంత్ రావు, అమీనుద్దీన్, ప్రభాకర్ గౌడ్, హేమంత్ పటేల్, సంపత్ యాదవ్, శ్రీధర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, డోలి రమేష్, చిన్న యాదవ్, ఢిల్లీ పరమేష్, శరణగిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజ్గిరి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, స్థానిక కాలనీవాసులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు రాజేంద్రనగర్, కాటేడాన్, మైలార్ద్దేవ్పల్లిలో

# విద్యుత్ సరఫరాల అంతరాయం

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17 (నమస్తే ఉదయం)**


రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యుత్ ఫీడర్ బుధవారం విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ తెలిపారు. 02.30 గంటల నుండి 05:30 గంటల వరకు చిన్న నిర్వహణ, బలోపేతం పనుల కోసం వెలువడుతుందన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్ర నగర్ పరిసర ప్రా, నారం 11 కెవి ఫీడర్ , ఐ సి ఏ ఆర్ 33/11 కెవి ఎస్ఎస్ నుండి 11 కెవి గాంధీనగర్ ఫీడర్ వద్ద 10.30 గంటల నుండి 13.30 గంటల వరకు చిన్న నిర్వహణ , బలోపేతం పనుల కోసం విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందన్నారు. రాజేంద్రనగర్, అరి గేట్, హన్మాన్ నగర్. గాంధీనగర్ కాలనీ, కొత్వాల్గూడ గ్రామం, హిమాయత్‌సాగర్ సరస్సు రోడ్డు, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**కాటేదాన్ లో...**

కట్టేదాం విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం బుధవారం సరఫరాల అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. విద్యుత్

నిర్వహణ పనుల నిమిత్తం ఈ క్రింది ప్రాంతాలలో



స్వల్పకాలిక విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. నిర్వహణ పనులు చేపట్టడానికి

ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు

లక్ష్మీగూడ గ్రామం, హెచ్ పి పెట్రోల్ పంప్ ప్రాంతం, బాలాజీ నగర్, సింధూర్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీ, అక్షర పాఠశాల, టిఎన్జీ ఓ కాలనీ, అమ్మ గార్డెన్స్, పోయినీర్ పాఠశాల, షామా టెంట్ హౌస్, బాబా టెంట్ హౌస్, ఇండస్ట్రియల్ ప్రాంతం, పద్మశాలి పురం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంద న్నారు.

**మైలార్ దేవుపల్లిలో...**

మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో బుధవారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

నిర్వహణ పనుల కోసం కింది లెవెన్ కె.వి ఫీడర్‌లో బుధవారం స్వల్పకాలిక విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందన్నారు.

జహంగీరాబాద్ ఫీడర్‌లో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 2 వరకు క్రిస్టల్ టౌన్, మిలాత్ నగర్, నూరి నగర్, తులసి నగర్, జహంగీరాబాద్, ఇస్లామియా హిల్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు కోరారు.

## ఇచ్చిన మాట ప్రకారం షెడ్డుని ఏర్పాటు చేసి

# నూతన షెడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే

### అన్నదాన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి





**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(నమస్తే ఉదయం)**

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని షెరెల్లీ వీధి 28వ వార్డ్ లిశ్రీ చౌలకాయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులను పొందడం జరిగింది. షెరెల్లీవీధి 28వ వార్డ్ నందు ఆంజనేయ స్వామి దేవాలయం నందు గద్వాల ఎమ్మెల్యే గారు దేవాలయం నందు నూతన షెడ్డు ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు చేశారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ కి కౌన్సిలర్ చంద్రశేఖర్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం అమావాస్య సందర్భంగా ఆలయంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, భక్తులతో కలిసి ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి భోజనం చేశారు. అనంతరం 32వ వార్డ్ లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు అమావాస్య సందర్భంగా కౌన్సిలర్ ముత్యాల లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి కౌన్సిలర్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ....మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా దేవాలయం నందు షెడ్డు నిర్మాణం చేస్తామని చెప్పిన మాట ప్రకారం నిర్మాణం చేసి నేడు అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుంది. నూతన మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికైన సందర్భంగా కౌన్సిలర్ ప్రమాణ స్వీకారం అనంతరం మొట్టమొదటి కార్యక్రమం శ్రీ చౌలకాయ



ఆంజనేయస్వామి దేవాలయం షెడ్డు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉన్నది అని పేర్కొన్నారు. ఇదేవిధంగా భవిష్యత్తులో గద్వాల పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి గద్వాల పట్టణాలను ఆదర్శవంతంగా గద్వాల పట్టణంగా తీర్చిదిద్దంగా నా వంతు సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ , మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్స్ చంద్రశేఖర్, గోవిందు, సత్యం, ముత్యాల లక్ష్మి, మాజీ కౌన్సిలర్ మురళి ,ఇసాక్, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రిజ్వాన్, మొయినుద్దీన్, వినోద్ లోకేష్, రవి, ఎం కె ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 17(నమస్తే ఉదయం)**

తెలంగాణ ఉద్యమ నేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఎర్రవల్లిలో కేసీఆర్ కలసి తెలిపిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించడంలో కేసీఆర్ పాత్ర అపారమని కొనియాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ప్రజల ఆశయాలను సాకారం చేస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి రాష్ట్రాన్ని దేశంలోనే ప్రత్యేక స్థానంలో నిలిపారని పేర్కొన్నారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ఉండాలని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ స్నేహపూర్వక, ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## లాటరీ పద్ధతిలో ఎన్నిక జనగామ మున్సిపాలిటీ

# చైర్పర్సన్, వైస్ చైర్మన్

### చైర్ పర్సన్ గా కడకంచి బాలమణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ గా పర్వతాలు భూష

### ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఓటు వినియోగించుకున్న ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిలు


### ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన జనగామ ప్రిసైడింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గోపీరామ్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నమస్తే ఉదయం)**

జనగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించినట్లు ప్రిసైడింగ్ అధికారి, జనగామ రెవెన్యూ డివిజనల్ అధికారి గోపీరామ్ తెలిపారు. ఈ నెల 16వ తేదీన (సోమవారం) 30 వార్డు లకు సంబందించి ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం కాగా చైర్ పర్సన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక మంగళవారం కి వాయిదా పడింది. మున్సిపాలిటీ కార్యాలయం హాల్ నందు మంగళవారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక ప్రక్రియ జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరపున 22వ వార్డు నుండి కౌన్సిలర్ గా ఎన్నికైన కడకంచి బాలమణి చైర్ పర్సన్ గా మారబోయిన పాండు సభ్యుడు ప్రతి పాదించగా, పాము కుంట్ల ప్రసాద్ కుమార్ అభ్యర్థి బలపరిచారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ తరపున చైర్మన్ గా గోపగాని సుగుణాకర్ ను ఊడుగుల కిష్టయ్య ప్రతిపాదించగా, గునిగంటి వెన్నెల బలపరి చారు. అలాగే చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికకు చేతులెత్తే విధానంలో ఓటు వేయాల్సిందిగా ఆర్డీవో కోరగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికైన 12 మంది సభ్యులు, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు మారబోయిన పాండు, మిద్దెపాక భాస్కర్, సిపిఎం పార్టీ అభ్యర్థి బూడిద జ్యోతి, ఎక్స్ అఫీషియో సభ్యుడు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతులెత్తగా 16 మంది సభ్యులు అయ్యారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికైన 13 మంది సభ్యులు, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు పర్వతాలు భూష, చందుపట్ల మంజుల, స్థానిక శాసన సభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎక్స్ అఫీషియో కింద చేతులెత్తగా 16 మంది సభ్యులు అయ్యారు. రెండు పార్టీలకు సరి సమానంగా వచ్చాయి. ఎన్నికల నియమ నిబంధనలు మేరకు ఇరుపార్టీల సమక్షంలో డ్రా పద్ధతి ద్వారా ఇద్దరి పేర్లు చెరో ఐదు చిట్టీల చొప్పున రాసి బాకెట్ లో వేసి డ్రా తీయగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడకంచి బాలమణి శ్రీనివాస్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్మన్ గా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన స్వతంత్ర అభ్యర్థి పర్వతాలు భూష ఎన్నికయ్యారు. వీరిని జనగామ మున్సిపాలిటీ చైర్పర్సన్ గా, వైస్ చైర్మన్ గా ప్రకటించి, వారిచే పిఓ, ఆర్డిఓ గోపీరాం ప్రమాణ స్వీకారం చేయించి, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎంపిక పారదర్శకంగా, సజావుగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి డిసిపి రాజమహేంద్ర నాయక్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.




చైర్ పర్సన్‌గా ఎన్నికైన కడకంచి బాలమణి శ్రీనివాస్



## బంగ్లా సార్వభౌమాధికారంలో

# వేలుపెట్టనీయం

### భారత్ లక్ష్యంగా విమర్శలు చేసిన యూనస్

### ఇతర దేశాల ఆదేశాలు ఇక్కడ పనిచేయవు

**ఢాకా, ఫిబ్రవరి 17 (నమస్తే ఉదయం)**

బంగ్లాదేశ్‌లో రాడికల్ శక్తులకు సహాయం చేయడం, మైనారిటీ హిందువులను రక్షించడంలో విఫలమయ్యారని విమర్శలు ఎదుర్కొంటున్న బంగ్లా తాత్కాలిక పాలకుడు మహ్మద్ యూనస్ దిగిపోతూ భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని ధిక్కరిస్తూ, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. 2024లో హసీనా తన పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చిన తర్వాత యూనస్ అధికారం చేపట్టి బంగ్లాలో భారత వ్యతిరేకతను పెంచి పోషించాడు. తాజాగా ఆయన చేసిన ప్రసంగంలో భారత్‌పై తన వ్యతిరేకతను వెల్లడించారు. విదేశాంగ విధానంలో బంగ్లాదేశ్ సార్వభౌమాధికారం, గౌరవం, స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందిందని, ఇకపై ఇతర దేశాల ఆదేశాలపై పనిచేయదని చెప్పారు. భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటూ ఈ వ్యాఖ్యలు చేశాడు. భూటాన్, నేపాల్, 'సెవెన్ సిస్టర్స్'తో బంగ్లాదేశ్ అపారమైన ఆర్థిక సామర్థ్యాన్ని కలిగి ఉందని చెప్పారు. భారతదేశంలోని అంతర్భాగమైన 7 ఈశాన్య రాష్ట్రాలను ఉద్దేశించి యూనస్ ఈ వ్యాఖ్యలు చేశారు. తన హయాంలో చైనా, జపాన్, యూఎస్ఏ, యూరప్‌తో బంగ్లా సంబంధాలను పెంచానని, భారతదేశ వ్యూహాత్మక 'సిలిగురి కారిడార్'కు సమీపంలోని తీస్తా నదిపై చైనా సహాయంతో ప్రాజెక్టులు కడుతున్నామని చెప్పారు. ఇదే కాకుండా బంగ్లాదేశ్ సైన్యాన్ని విదేశాల దురాక్రమణను ఎదుర్కోవడానికి బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. ఇది భారత్‌ను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యగా పరిగణిస్తున్నారు. తాజాగా జరిగిన బంగ్లాదేశ్ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) సంచలన విజయం సాధించింది. ఆ పార్టీ అధ్యక్షుడు తారిఖ్ రెహ్మాన్, బంగ్లాదేశ్ ప్రధానిగా 17న ప్రమాణస్వీకారం చేశారు. అయితే, దిగిపోతూ కూడా యూనస్ తన భారత వ్యతిరేకతను దాచుకోలేదు. పరోక్షంగా భారత్‌తో బంగ్లా సంబంధాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733